## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి

- **మున్సిపల్ అధికారుల సమీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్**

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

కంఠేశ్వర్, డిసెంబర్ 23 : నగరంలోని అహ్మదీబజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిరుపయోగంగా మారిందని, దానిని వినియోగం లోకి తీసుకురావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరపాలక సంస్థ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ట్రాఫిక్, డ్రైనేజీ, చెత్త సేకరణ తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక దందా

పొతంగల్, డిసెంబర్ 23: మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతంలో ఇసుక అక్రమరవాణాకు అడ్డూ అదుపులేకుండా పోతున్నది. ఇసుకాసురులు అధికారుల కండ్లు గప్పి రాత్రివేళ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటుచేశారు. రాత్రివేళల్లో విధులు నిర్వరిస్తున్న ప్రత్యేక బృందం.. మండలంలోని కొడిచర్ల, మంజీర వెళ్లేదారిలో ఆదివారం రాత్రి సుమారు 50 ట్రిప్పుల ఇసుక డంపులను గుర్తించి, సీజ్ చేశారు. అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఇసుక మాఫియా యథేచ్ఛగా ఇసుక దందా కొనసాగిస్తున్నది.

## మాసాని చెరువు నుంచి నీటి విడుదల

మోపాల్ (ఖిలీల్‌వాడి), డిసెంబర్ 23 : మోపాల్ మండలంలోని న్యాల్‌కల్ మాసాని చెరువు నుంచి ఆయకట్టుకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నీటిని సోమవారం విడుదల చేశారు. వారబందీ ప్రకారం నీటిని విడుదల చేశామని, రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నాయకులు మునిపల్లి సాయరెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

1729 అక్షర క్రమంలో కూర్చున్న విద్యార్థులు

ధర్పల్లి, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని లిటిల్‌హార్ట్స్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారతీయ గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 1729 అక్షర క్రమంలో కూర్చున్నారు. విద్యార్థులు గణిత ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సాధన, డైరెక్టర్ ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## 'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

కంఠేశ్వర్, డిసెంబర్ 23 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 149 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు విన్నవించారు.

**ఉపాధ్యాయుల కొరతపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

ధర్పల్లి, డిసెంబర్ 23 : మండలంలోని ధనం బండా తండా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని తాజా మాజీ ఎంపీటీసీ గుగులోత్ స్వామి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో ఒకటి నుంచి ఏడోతరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నారని, గతంలో 9 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులుండగా ఐదుగురు బదిలీపై వెళ్లారని, వారి స్థానంలో ఇతర ఉపాధ్యాయులను కేటాయించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు.

**జక్రాన్‌పల్లి ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి**

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 23 : జక్రాన్‌పల్లి ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో పీడీఎస్‌యూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కారణంగా విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదని, విద్యార్థుల సమస్యలను అడిగేందుకు జక్రాన్‌పల్లి కేజీబీవీకి వెళ్తే సిబ్బంది అడ్డుకున్నారని విద్యార్థి సంఘాల నాయకులను ప్రశ్నించకుండా చేయడం, విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**బ్యాంకులో జరిగిన అన్యాయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

ధర్పల్లి, డిసెంబర్ 23 : మండలంలోని సల్లగరిగె గ్రామానికి చెందిన మహిళా రైతు ఎం. గంగాజమునకు దుబ్బాక ఐవోబీలో జరిగిన అన్యాయం, బ్యాంకు మేనేజర్ దురుసుగా వ్యవహరించడంతో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మహిళా రైతు భర్త ఎం.రాజేశ్వర్ వెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. లోన్‌కు సంబంధించిన రూ.76 వేల రూపాయలను తమకు లాంటి సమాచారం ఇవ్వకుండా, నోటీసు లేకుండా కట్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సదరు బ్యాంకు మేనేజర్ రాజును అడిగితే ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండని దురుసుగా మాట్లాడినట్లు తెలిపారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ'లో వార్త కథనం ప్రచురితం కాగా.. వాటి క్లిప్పింగ్‌లను జతచేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని రాజేశ్వర్ తెలిపాడు.

## చెరువులో పడి ఒకరి మృతి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్23: చేపూర్ గ్రామానికి చెందిన నడ్పి గంగారాం(58) చెరువులో పడి మృతిచెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన నడ్పి గంగారాం ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆయన మృతదేహం సోమవారం కొత్తకుంట చెరువులో తేలింది. మృతుడి భార్య సొక్కం రాజగంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు..

మాక్లూర్, డిసెంబర్ 23: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం యాదగిరి(65) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన యాదగిరి మండల కార్యాలయాల సముదాయం ఎదుట రోడ్డుపై నుంచి నడుచుకుంటూ వెళ్తున్నాడు. నిజామాబాద్ నుంచి వస్తున్న ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఓ ఆటోను స్వాధీనపర్చుకున్నామని ఎస్సై పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించామని పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని..

నవీపేట, డిసెంబర్ 23: మండలంలోని ఫత్తేనగర్ జీపీ పరిధిలో ఉన్న ఫస్టుఫ్లాట్ వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో తాపీ మేస్త్రి మృతి చెందాడు. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన తాపీ మేస్త్రిజాంబి సాయిలు(38) ఈనెల 22న పనులకు వెళ్తున్నానని తల్లి లక్ష్మికి చెప్పి బయల్దేరాడు. అదే రోజు రెంజల్– నవీపేట రోడ్డులో ఫస్టు ఫ్లాట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వ్యక్తి మృతిపై కేసు నమోదు

మోర్తాడ్, డిసెంబర్ 22: దొన్కల్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం విద్యుదాఘాతంతో ఒల్లెం సురేశ్ మృతి చెందిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఒల్లెం సురేశ్ తన పొలంలో పనులు చేసుకుంటున్నాడు. అదే గ్రామానికి చెందిన తీగల పెద్ద మల్లేశ్ అనే వ్యక్తి వచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజ్ పెట్టాలని చెప్పి ఒల్లెం సురేశ్‌ను తీసుకెళ్లాడు. ఒల్లెం సురేశ్ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి ఫ్యూజు పెడుతుండగా కరెంటు షాక్ తగిలి కిందపడిపోయి చనిపోయాడు. మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కాపర్ కాయిల్స్, ఆయిల్ చోరీ

ముప్కాల్, డిసెంబర్ 23: మండలంలోని నల్లూర్ శివారులోని లక్ష్మి కెనాల్ పక్కన నారాయణ వ్యవసాయ భూమి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆదివారం అర్ధరాత్రి కాపర్ కాయిల్స్, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్‌ను దుండగులు ఎత్తుకెళ్లారని పోలీసులు తెలిపారు. ట్రాన్స్‌కో ఏఈ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు కోనాసముందర్ విద్యార్థిని

మోర్తాడ్, డిసెంబర్ 23: రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సాహిత్య ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మధుపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినితోపాటు పీఈటీ రమేశ్‌గౌడ్‌ను సోమవారం పాఠశాలలో అభినందించారు. సాహిత్య ఈనెల 30, 31 జనవరి 1,2 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రాస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

## చందూర్‌లో పెట్రోలింగ్ ప్రారంభం

అర్ధరాత్రి 2 గంటలకు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు

చందూర్, డిసెంబర్ 23 : మండలకేంద్రంలో ఇటీవల తాళం వేసిన ఇంట్లో చోరీ జరగడంతోపాటు రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తున్నారని గ్రామస్తులు భయాందోళన చెందారు. పోలీసులు పెట్రోలింగ్ చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయమై నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పోలీసులు చందూర్‌లో ఆదివారం అర్ధరాత్రి నుంచి పెట్రోలింగ్ చేపట్టాలరు. అనుమానితులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్సై రమేశ్ సూచించారు.

## యువకుడి అదృశ్యం

రుద్రూర్, డిసెంబర్ 23 : మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన యోగేశ్ (25) అదృశ్యమయ్యాడు. రుద్రూర్ ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. యోగేశ్ ఈ నెల 21న మధ్యాహ్నం తన ద్విచక్రవాహనంపై బోధన్‌కు వెళ్లి వస్తానని చెప్పి, ఇంటికి తిరిగి రాలేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో యోగేశ్ తండ్రి దత్తాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, యోగేశ్ ఆచూకీ తెలిస్తే 87126 59876 నంబర్‌కు తెలపాలని కోరారు.

యోగేశ్

## ఒలింపిక్ భవన పిల్లర్లు, పునాదులు ధ్వంసం

- **చర్యలు తీసుకోవాలని అదనపు డీసీపీకి వినతి**

వినాయక్‌నగర్, డిసెంబర్ 23 : నగర శివారులోని ముబారక్‌నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఒలింపిక్ భవన పునాదులు, పిల్లర్లను కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఒలింపిక్ సంఘం బాధ్యులు కోరారు. సంబంధిత భూమిని పలువురు ఆక్రమించుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అదనపు డీసీపీ బస్వారెడ్డికి సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఉపాధ్యక్షుడు గాదారి సంజీవ్ రెడ్డి కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

కోటగిరి/ ధర్పల్లి, డిసెంబర్ 23 : కోటగిరి మండలంలోని ఎత్తొండ, వల్లభాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాలను తహసీల్దార్ గంగాధర్ సోమవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, సరుకులను పరిశీలించారు. అంగన్‌వాడీ నిర్వహణ తీరుపై టీచర్ బాల్‌లక్ష్మీని అభినందించారు. కోటగిరిలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలు, మైనార్టీ కళాశాలను తనిఖీ చేశారు. వారి వెంట ఆర్ఐ సయ్యద్, టీచర్ మాధవి ఉన్నారు. ధర్పల్లి మండలంలోని బెలియా తండాలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో బాలకృష్ణ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రికార్డులను పరిశీలించారు.

## సంక్షిప్తంగా ..

- **బాధిత కుటుంబానికి పరామర్శ-** చందూర్, డిసెంబర్ 23 : మోస్రా మండలకేంద్రానికి చెందిన కొత్తీర్కర్ లక్ష్మణ్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, చందూర్, మోస్రా నాయకులతో కలిసి సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు ప్రశాంత్, మాధవరెడ్డి పాల్గొన్నారు.
- **జీపీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ -** కోటగిరి, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు లయన్స్ క్లబ్ కోటగిరి డైమండ్ అధ్యక్షుడు తేళ్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ముజాఫర్‌బేగ్, క్లబ్ కార్యదర్శి హన్మంత్‌రావు, తేళ్ల చిన్న అరవింద్, కప్ప సంతోష్, గజేందర్, గంగాప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- **వాహనాల తనిఖీ -** ఇందల్వాయి, డిసెంబర్ 22 : మండలకేంద్రంలోని ప్రధానరోడ్డుపై పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ లేని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వాహనదారులకు జరిమానా విధించారు. తనిఖీ చేసిన వారిలో సిబ్బంది కిషన్, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.
- **ఇన్‌చార్జి జిల్లా జడ్జిని కలిసిన గవర్నమెంట్ ప్లీడర్ -** వినాయక్ నగర్, డిసెంబర్ 23 : ఇన్‌చార్జి జిల్లా జడ్జి కనకదుర్గను ప్రభుత్వ ప్లీడర్‌గా నియామకమైన అమిదాల సుదర్శన్ సోమవారం ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్‌చార్జి జిల్లా జడ్జి.. సుదర్శన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.
- **చందూర్ పాఠశాలకు రూ. 8 వేల వితరణ -** చందూర్, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బెల్ (అలారం) కోసం 1991 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు సోమవారం వితరణ చేశారు. పాఠశాలకు గోడ గడియారాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి, కార్గం రాజు, శ్రీనివాస్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **శ్రీవేద స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ -** కోటగిరి, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని శ్రీవేద హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సందీప్ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తేళ్ల రవికుమార్, ప్రిన్సిపాల్ అక్షర, ఉపాధ్యాయులు నిర్మల, రేష్మాబేగం, చంద్రకళ, నఫీస్, సాయిపవన్, సాయిరాం, గంగసాగరి, నందిని, సంధ్య, రమ్య, శ్రీలత, షామిలి పాల్గొన్నారు.

## యువకుడిపై హత్యాయత్నం

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్23: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన షేక్ తహీర్ అనే యువకుడిపై జిరాయత్‌నగర్‌కు చెందిన ముగ్గురు యువకులు ఆదివారం అర్ధరాత్రి కత్తితో దాడి చేసి హత్యకు యత్నించిన సంఘటన కలకలం రేపింది. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ యువతి విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. కాగా రాత్రి జిరాయత్‌నగర్‌కు వచ్చిన తహెర్‌తో షాహిద్, మోహిత్, వాజిద్ గొడవకు దిగారు. ముగ్గురూ కలిసి తాహేర్ వీపుపై కత్తితో దాడి చేశారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులు

శక్కర్‌నగర్, డిసెంబర్ 23: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుకులకు రూ. 6వేల పింఛన్ అందించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గంగుల శంకర్, కోశాధికారి సంగీత, ఉపాధ్యక్షుడు శివ, నాయకులు పాల్గొన్నారు.

## మోటివేషనల్ ట్రైనర్‌గా ప్రభాకర్

మోర్తాడ్, డిసెంబర్ 23: ఇంపాక్ట్ ఫౌండేషన్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 45 రోజుల శిక్షణ పొంది మోటివేషనల్ ట్రైనర్ సర్టిఫికెట్‌ను తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ అందుకున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్, అడ్వైజర్ విశ్వనాథం చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నందిపేట్ జూడ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

నందిపేట్/భీమ్‌గల్, డిసెంబర్ 23: నందిపేట్ మండల కేంద్రంలోని జూడ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి హాజరై చర్చి పెద్దలతో కలిసి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెయింటర్ రాజు, నర్సాగౌడ్, పాస్టర్ జాషువా పాల్గొన్నారు. భీమ్‌గల్‌లోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి, నర్సయ్య, నర్సారెడ్డి, నర్సయ్య, నర్సారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, స్వామి, ముత్యంరెడ్డి, నాగేంద్రబాబు, గంగాప్రసాద్, చరణ్‌గౌడ్, ఆత్మరాం భూమారెడ్డి పాల్గొన్నారు.

## క్రైస్తవులకు గిఫ్టల పంపిణీ

క్రిస్మస్ గిఫ్టలను అందిస్తున్న శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చి కమిటీ ప్రతినిధులు

బోధన్, డిసెంబర్ 23: బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చి కమిటీ ఆధ్వర్యంలో క్రైస్తవులకు గిఫ్టలను పంపిణీ చేశారు. 150 గిఫ్టలను సీఎస్ఐ చర్చి ఫాస్టర్లు రెవరెండ్ ప్రభాకర్, రెవరెండ్ స్టీవెన్, చర్చి కమిటీ అధ్యక్షుడు డి.జ్యోతిరాజ్, కార్యదర్శి ఎడ్వర్డ్ ముల్లర్, కోశాధికారి పుష్పరాజ్ తదితరులు అందించారు. ఏటా క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు చర్చి తరపున గిఫ్టలను అందిస్తున్నట్లు చర్చి కమిటీ అధ్యక్షుడు డి.జ్యోతిరాజ్ తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

శక్కర్‌నగర్, డిసెంబర్ 23: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు గణితశాస్త్రంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో కె.పవన్ గ్రూపు ప్రథమ స్థానంలో నిలిచింది. ముజమిల్ గ్రూప్ ద్వితీయ స్థానాన్ని సాధించింది. విజేతలకు హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు శ్రీకృష్ణ, నగేశ్‌బాబు, ఫర్హానాబాను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విజేత తిమ్మాపూర్

మోర్తాడ్, డిసెంబర్ 23: తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి జాతరను పురస్కరించుకుని నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో తిమ్మాపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం రాత్రి నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆర్డీవో రాజేశ్వర్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ టోర్నీలో వాలీబాల్‌లో తిమ్మాపూర్ విజేతగా, కమ్మర్‌పల్లి రన్నర్‌గా, కబడ్డీలో తిమ్మాపూర్ విజేతగా, కొత్తపల్లి రన్నర్‌గా నిలిచాయి.

## ప్రభుత్వ ప్లీడర్లకు సన్మానం

బోధన్, డిసెంబర్ 23: బోధన్ న్యాయస్థానాల్లో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన మహ్మద్ గౌసుద్దీన్, బొగ్గుల రవీందర్‌ను సోమవారం సహచర న్యాయవాదులు బోధన్ కోర్టు ప్రాంగణంలో సన్మానించారు. బోధన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వరరావు, న్యాయవాదులు వీఆర్ దేశాయ్, వీఎం సుధాకర్, అడ్లూరి శ్రీనివాస్, సీహెచ్‌వీ హన్మంతరావు, బాణోత్ రమేశ్, టి.శంకర్, అజయ్, రవీందర్, ధర్మయ్య, కళ్యాణి, రాఘవేందర్, ఫెరోజ్, వసీమ్, సత్యనారాయణ, గంగాధర్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టులు భర్తీ చేయాలి

మాక్లూర్, డిసెంబర్ 23: మండలంలోని ఒడ్యాట్‌పల్లి గ్రామంలో రెండు ఆశ వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు ఏఐకేఎంఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాజ్, నాయకుడు సురేశ్ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

- **సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత-** ఏర్గట్ల, డిసెంబర్ 23: మండలంలోని దోంచంద గ్రామంలో డబ్బ గంగుకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.48 వేల విలువైన చెక్కును కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, పార్టీ నాయకులతో కలిసి సోమవారం అందజేశారు. అనంతరం స్థానిక గోనెరెడ్డి కాపు సంఘ భవనం వద్ద అదనపు గది కోసం, మాల సంఘ భవనం వద్ద, మాదిగ సంఘ భవనం వద్ద అదనపు గది నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తాళ్ల రాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **కొత్తపల్లి గ్రామంలో ..-** మాక్లూర్, డిసెంబర్ 23: కొత్తపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు రూ.95 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో బాధితులకు చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్‌రావు, రవిప్రకాశ్, భరత్, శ్రీనివాస్, విఠల్, రాంబాబు, పోశెట్టి, బాబీ పాల్గొన్నారు.
- **బీటీ రోడ్లపై కేజీవీల్ ట్రాక్టర్లు నడిపితే చర్యలు-** నవీపే